శ్రీ

సకలేశ్వరైకాంతసేవ.

ద్విభాష్యం పుల్లక[illegible]

రచియింపఁబడి

[illegible library stamp]

ఇయ్యావి

శ్రీ రాజారావు చెల్లయమ్మారావు బహద్దర్ జమీందారిణీవారి

సంస్థానోద్యోగులగు

పిరాట్ల సూర్యనారాయణగారిచే

తమ హృదయాంతర గర్భిత ప్రభుభక్తి, దైవభక్త్యాది ప్రకటనార్థమై

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

చిత్రాడ:

శ్రీ రామవిలాస ముద్రాక్షరశాల,

1921.

వెల రు 0—4—0

ఉపోద్ఘాతము.

——:-(౦)-:——

ఈయక్షగాన ప్రబంధమును నీసకలేశ్వర శ్రీకాంత సేవారచనకు ఎరవరము, కోలంక వగైరా యెస్టేట్ల జమీందారిణీ వారగు మహా రాజరాజ శ్రీ శ్రీ శ్రీ రాజా రావు చెల్లయమ్మారావు, మ. రా. రా. శ్రీ. శ్రీ. శ్రీ. రాజా రావు రామయ్యమ్మారావు బహద్దరు వారితరపున దివాన్. మ. రా. శ్రీ. ఆకొండి వేంకటరత్నము పంతులుగారు, ఏతత్సకలేశ్వరధ్యానాధీన చేతః కుతుకమున బ్రోత్సాహకులై శ్రీప్రభ్వీపమంకితాలంకరణ కృతిగా రచియింప వలసినదని నాకానతిచ్చుటయే యీగ్రంథరచనకు మూలము.

2. పిమ్మట నీగ్రంథరచన కారంభించు నపుడెల్ల నీశ్వర సంకల్పమగుటవలన నేదియో యొక విఘ్నము తటస్థించుటచే నీగ్రంథము శీఘ్రసంపూర్తి కాకుండుటకు రెండవ కారణము.

3. మఱియు, కవి, కవనంబును, గాయకుండు గానంబును, వారివారి మానసోత్సాహ సమయంబున నేదప్ప నిర్బంధించుటవలన నొనరించిన ఆ యాకవనగానములు రసపోషణాలచే రంజిల్లని యగుటవలన నుత్సాహ సమయమునకు నిరీక్షించుచుండుటం గూడ నీగ్రంథరచ నాలస్యమున కొకింత మూడవ కారణము.

అట్టియెడ ప్రాచీనులకు, పిమ్మటివారును, ఆధునికులకు, ప్రాచీనులు, పరమభాగవతోత్తములు నగు శ్రీ. బ్ర. శ్రీ మద్దిరాల వేంకటరాయభక్త ప్రణీతమగు శ్రీకుక్కుటేశ్వర శ్రీకాంత సేవయను మాతృక నొకటి నాకొసంగి యందలి సందర్భాంశము లన్నియు నుండులాగున క్లుప్తపఱచి రచింప వలసినదని శ్రీవారి సంస్థాన రాజకీయ గౌరవోద్యోగియగు బ్రహ్మశ్రీ సుసర్ల ఇచ్ఛారాయశర్మగారు ప్రధానపురుషు

[illegible]యనో, నాకనుజ్ఞ నిచ్చుచు ఏకాంతసేవా గ్రంథ భానూదయమునకు నిరీక్షించియున్న వారివారి మనఃపద్మముకుళంబులు వికసింపంజేసుకొను తలంపుతో సద్యస్కాల గ్రంథోదయమునకై యొకనాఁడు పీఠపట్టణమిని కారాజమార్గంబున నాకభిముఖులై, భావగర్భిత సంపూర్ణ్ణసదయులై, సహజమిత్రులయ్యును, ఈశ్వరభక్తి ధ్యానాతురత్వంబున నేకాంతసేవా ప్రబంధ శీఘ్రసంప్రాప్తి కొఱకు నాతో తాత్కాలిక కష్టనిష్ఠురకంఠశోషణ గంభీరభాషణములతోఁ బ్రసంగించిరి.

ఆయన మనోధర్మమును వారిసాంఘిక భక్తాగ్రేసరుల నిజోద్దేశమును యెఱింగిన వాఁడగుటచే దైవ కార్యాతురత వలన బల్కిన ఆయన కఠినోక్తులను శిరీషకుసుమపేశల ప్రియముగా నాలించి నాయవ్యక్తమధురమంజు లాలాపములచే లాలించి శీఘ్ర రచన మొనర్చి గ్రంథ మర్పింతునని శపథంబుగావించి ఆయనదరి దయానుకూలముగు సెలవునంది నా నిజ నివేశంబగు దుర్గాడ కరిగి నామందిరంబునం బ్రవేశించి శపథానరోధము గాకుండ నానాటి రాత్రియే గ్రంథరచన మారంభించి కొంత దనుక వ్రాసితినిగాని మాశ్రీకాగ్రంథ కల్పనము గాక వేఱు కల్పనలతో బూరింపం దలంపుచుండ నంతలో శంఖవరగ్రామ వాస్తవ్యుండును, కవితా రసికుండును, బ్రహ్మవిద్యాభ్యాసియు, నాదు మేనయల్లుండు నల్లుండు నగు శ్రీ. చి. యగు ఆకెళ్ళ సుబ్బారావు తత్కాలమున నామందిరము నందుండుటచే నాచేయు గ్రంథరచనా ప్రయత్నమును కల్పనావిషయమై కలిగిన నానిజోద్దేశమును కనిపెట్టి గౌరీసన్నిధానాంతరుండగు నీశ్వరు నన్వేషించుటకు, దూతిక నంపించుటలో నాయకుఁడగు నీశ్వరుం డెన్నట నుండెనట్లు నిర్దేశించి నాయికయగు పార్వతి తన దూతిక నంపించి నట్లుండవలెనని తలంచుచున్న సమయమున నతఁడు యోగసమాధి సంగాసక్తుఁ

NAMPA[illegible]

డగుటచే నీక్రింది విధమున నాకొక సం[illegible] ఈశ్వరుం డు పురోపవన విహారణార్థమున కరిగి తిరిగివచ్చుటకు కలిగిన యాలస్యమాత్రమునకే సహింపక గౌరి విరహోత్కంఠితయై పతిసంయోగార్థముగ దూతిక నంపించిన దనుటకంటె నీశ్వరునకు వాసయోగ్యమును నిర్జనప్రదేశము నగు స్మశానవాటియందు రాత్రివేళ నిశ్చలసమాధిలో యోగనిద్రా పరవశుండై యుండుటచే పతివియోగప్రాప్త విరహావేశయైన గౌరి దూతిక నచటికి నాయకు నన్వేషింప నంపించెనని నా ప్రియుడు అని యీకల్పన నాకొసంగినాడు. ఇది క్రొత్త కల్పనగాం దోచబడి యీక్రింది విధమున రెండు పద్యము లంతక్షణము నసే రచించితిని.

మ॥ సకలేశుండు స్మశానవాటినిశి సంచారానుకూల ప్రదా
యక మంచున్ దగంజేరి నిశ్చలతపో ధ్యానాంతరాత్మా సమా
ధికతన్ మోక్ష సతీ సమాగమ సుఖాధిన్ యోగ నిద్రావశాం
గకుండై యుండు కతమ్మునన్ పతి వియోగావేశ తామోహావ
ల్లికయై పార్వతి తన్మహేశ రతకేళీ ధ్యాన దీనాస్యయై.

శా॥ శ్రీమద్రుద్రుడు రుద్రవాటికను నిద్రింపంగ వేంచేయనా
శీముంగూర్చి వియోగ నుందియు నుత బ్బిబ్బ సఖీరత్నమున్
సామీప్యంబుగ బిల్చి ప్రాణవిభుని చ్ఛందోక్తి తెమ్మన్ననా
భామారత్నము వేగి ముగ్ధాలోలుకిన్ బల్కెన్ మృడానీసుతోన్.

ఇట్టి రెండు పద్యములును పూర్తిజేసినతోడనే భీతియు చిత్తవైకల్యము మొదలగు వికారములు బాడుము తడబాటొనరించినవి గాని ఆహార నిద్రాశక్తులు కలుగక ఏకాగ్ర చిత్తముగ రచించిన గ్రంథమువలె మూడు దినములకే పూర్తియైనదిగాని యంతటితో నాకస్మికముగా కవనధోరణి కట్టుబడి యెంతయత్నించినను ఫలశ్రుతి పద్యము రచించుట కెంతమాత్రమును, కవితాధార కలిగినదేకాదు.

నిరాఘాటః కవనధారాప్రవాహ మింతలో మొదలంటు కట్టఁబడుట చాలా ఆశ్చర్యముగఁ దోఁచినదిఁగాని రేయుంబవళ్లు నిద్రాహార భ్రాంతులులేక దీక్షవహించి రచించుటచే పైత్యాధిక్యమై వేఁడిచేసినేమో యని భ్రాంతిపడి యౌషధసేవ నెంతఁజేసినను మనోమానము యథాస్థితికి రానేరదయ్యెను.

ఇట్లు తొట్రిల్లుచుండ నొక నాఁటిరాత్రి నాముఖ్యస్నేహితులు అయ్యపరాజు-కొత్తపల్లి కాపురస్థులు నగు రాయవరపు కొండలనాయుడుగారు శ్రీసకలేశ్వర భ్రాంతిగ నాఁకు స్వప్నసందర్శనమై, భావగారూ? సకలేశ్వరుని వల్ల కాటికిఁ బంపించినను, దూతికనుగూడ నచటికేఁ బంపించెదరా? మీకేమి యపకారము జేసినదని మందహాసముగా నాతోఁడ ముచ్చటించుటలో ఇకల్పనలు మార్చి సకలేశుఁడు భక్తుల యిండ్లలో నుండినట్లును భక్తు లొసగించిన సేవానంద నిద్రాపరవశుఁడై యచటనే యుండినట్లును, అచటికే గౌరి తనదూతిక నంపినట్లును, సవరించి మూఁడవ సంవాదమున కవిగారి యంకిత చరణమందు జీవన్ముక్తుఁడు అని వ్రాసిన పదమును మార్చి పరమపావనుడని సవరణజేసితిరేని మీచిత్తవిభ్రమ తనుఃకంపాదులు తక్షణమాత్రముననే నివారణమై మీ కవనధోరణి మామూలుగా ప్రవహించునని యును, సెలవిచ్చి యంతర్ధానులైరి. అంత నిద్రమేల్కొని శ్రీసకలేశ్వరైక్యాను సంధానమానసోజ్జ్వలాంతరంగుఁడనై స్వప్నసాక్షాత్కార పురుషుని సకలేశ్వరుఁడని నిశ్చయించుకొని ఆ మూచోట్ల పదములు తీసివేసి గ్రంథమున వ్రాసియున్న ఫణితిని ఈశ్వరానుగ్రహ పురస్సరముగా సవరించుకొని ఆ వెంబడినే ఫలశ్రుతిపద్యమునలిలగా పూర్తిగావించితిని. ఆయుత్తరక్షణమునుండియు, చిత్తవిభ్రమ తనుఃకంపాదులద్భుతముగఁ దొలంగి యథాకవితాధోరణి కలిగినందులకెంతయు సంతసింపును శ్రీసకలేశ్వరధ్యానాసక్తి నానందమయుఁడనై.

సీ. శ్రీశైల జానర ♦ శిఖరాగ్రిని పొంది
మెచ్చి యర్థశరీర ♦ మిచ్చినావు
హాలాహలమ్ము మృ ♦ ష్టాన్నంబు పగిది భు
జించి లోకముల ర ♦ క్షించినావు
నిన్నెదురొ్కనిన గాం ♦ డీవి నేరము క్షమి
యించి పాశుపతాస్త్ర ♦ మిచ్చినావు
శరవర్షమును మీఁదఁ ♦ గురిపింపు మారు భస్మ
మొనరించి ప్రాణంబు ♦ లొసఁగినావు

తే. ఈకృతికి నీవు భర్తవ ♦ హీనభక్తి
గలుగు ప్రభ్వమణులు ప్రేర ♦ కులు మదీయ
లేఖినీదోష హరణంబు ♦ లెక్కయగునె
నీకు సకలేశ, పీఠికా ♦ నిగమవాస.

ఇట్లనేకవిధ స్తోత్రప్రకారములతో నమ్మహాదేవుని సేవించుకొన్నాఁడను. తరువాత శ్రీరాజావతంసములకును శ్రీవారి దివాంజీగారు మున్నగు సాంఘిక భక్తజనంబులకును నమ్మహాదేవునియెడలఁ గల సత్పూర్ణభక్తిఁ గొనియాడుచు మత్కవితా రచనము నిర్దుష్టముగాకఁ బోయినను శృంగారభక్తి వైరాగ్యరసయుక్తమగు దీనిని వంకర చెఱకు రసముగ నెనను తలంచి సహృదయముగా రసగ్రహణమొనర్చి యానందించు నభిజ్ఞుల కీగ్రంథరచనము నాదరించి పరిపాలించుటకు యథోచిత ప్రణతులు గావించుచున్నాఁడను.

స్వప్నసంలబ్ధ సకలేశ్వరసందర్శన మహాభాగ్యము గలిగించిన యీగ్రంథరచనా ప్రోత్సాహకులగు మ. రా. శ్రీ. ఆకొండి వేంకటరత్నంపంతులుగారికిని, సుసర్ల లచ్చారాయ శర్మగారికిని నావినయవిధేయపూర్వక కృతజ్ఞతాభివందన సహస్రము లొసరించుచున్నాఁడను.

శ్రీసకలేశ్వరానుగ్రహ దిగ్విజయ విగ్రహులును ఏతద్దేవాలయ మంటపగోపుర ప్రాకారనిర్మాణ నిత్యకళ్యాణోత్సవాది నిర్వహణ భారవహులు నగు శ్రీ. శ్రీ. శ్రీ. రావుచెల్లయమ్మారావు శ్రీ. శ్రీ. శ్రీ. రాజా రావురామయమ్మారావు బహదరు జమీందారిణీవారికి చిరాయుర్నిరంతరాఖండరాజ్యలక్ష్మీతేజోవైభవాస్పద మంగళాశాస నాశీర్వచనంబులు, కానుక లర్పించుచున్నాఁడను.

బ్రహ్మశ్రీ పన్నాల మల్లికార్జున దీక్షితశాస్త్రులవారు ప్రస్తుతముపిఠాపురగ్రామవాస్తవ్యులై నాచేయు సకలేశ్వరైకాంతసేవాగ్రంథమాతృకను, నాపూర్వపుణ్యవశమున నెట్లోసంగ్రహించి అయాచితాభిమానముగా నాయెడల నిర్హేతుక జాయమానకటాక్షము కలిగి, పూర్తిగా నాయశస్సును గోరుచు నీయేకాంతసేవ యందచ్చటచ్చట కొన్నిసవరణలు చేసినందుకు, శ్రీదీక్షితులుగారు నాయెడల కనబరచిన పరశ్రేయ స్నేహమునకును మఱియు చిత్రాడ గ్రామవాస్తవ్యులు, నాంధ్రపరిశోధక మహామండలి సంస్థాపకులు, "శ్రీరామవిలాస గ్రంథమాల, అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము" సంపాదకులు, పిఠాపురం తాలూకాబోర్డు, గోదావరిజిల్లా గ్రంథాలయ సంఘోత్పాదకాధ్యక్షులు, 'కావ్యనిధి' బిరుదాంకితులు, పద్మనాయక కులమండలమండనాయమానులు నగు శ్రీ చెలకానిలచ్చారావుగారు స్వకీయముద్రాక్షరశాలయందు నీపొత్తమును నుచితముగ ముద్రింపించినందుల కెంతయువారికిఁ గృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాఁడ

సర్వేషాం సమస్త మంగళాని భవంతు.

24—8—1920, ఇట్లు,

దుర్గాడ. ద్విభాష్యం పుల్లకవి.

ఓమ్, తత్సత్.

శ్రీ సకలేశ్వరైకాంత సేవ.

గణపతి స్తవము.

బెహాగ్ రాగము—ఏకతాళము.

వక్రతుండ నాగ-వారణ వదనా-యక్రూరావన యనఘనమో॥ వ॥
విఘ్నరాజ క[illegible]-మఘ్నద [illegible]-విఘ్నితమోరాక-విజయనమో॥ వ॥
శూర్పకర్ణధృత-సర్పమండన-దివిజాధిప వం-దిత చరణనమో॥ వ॥
రాజ రాజ హిత-రాజ మౌళిసుత-రాజ తేజగణ-రాజ నమో॥ వ॥
రావు చెల్లాంబికా-రాధిత చరణా-రామయాంబికాంత-రంగసత్సదనా॥ వ॥
మూషక తురగద్వి-భాషిపుల్లకవి-పోషక సుగుణవి-భూష నమో॥ వ॥

—• సరస్వతీ ప్రార్థనము •—

బిళహరి రాగం—చాపుతాళము.

దేవీ నమామి సదా-దేవస్తుతాంచత్పదా
రావే కళావరదా-ప్రోవవే శారదా॥ దే॥
జలజాక్షుని రాణీ-పలికింపవే గీర్వాణీ
కలితపుస్తకపాణీ-లలితబంభరవేణీ॥ దే॥
భాసురగుణకదంబా-వాసవసన్నుతాంబా
హాసజితేందుబింబా-దాసావనావలంబా॥ దే॥

సంగీత విద్యావధీ-సాహిత్య సంపన్నిధీ
శృంగార లీలానిధీ-రంగత్కృపాజలధీ॥
శ్రీ రావు చెల్లయాంబా-సేవిత చరణాంబా
శ్రీ రమ్య రామయాంబా-జిహ్వాగ్ర నిలయాంబా॥
అవిత ద్విభాషి. పుల్ల-కవి రాజ కవితోజ్వలా
స్తవనీయగుణజాలా-భువన సంస్తుతశీలా॥

శ్లో॥ శ్రీకైలాస గిరీంద్ర వాసమభవం శ్రీకంఠమాశాంబరం
కల్యాణాఢ్య గుణావహం పసుపతిం కారుణ్యవార్ధోనిధిం
చంద్రార్కానల లోచనం పురహారం గంగాధరం శంకరం
సాంబం శ్రీసకలేశ్వరం స్మరమనః పీఠాపురీవాసినం.

శ్లో. శ్రీమద్భక్తజనావన ప్రముదితం శ్రీబాలకామేశ్వరీ
పర్యాయాంచిత పార్వతీ విమలహృద్రాజీవమిత్రం శివం
శ్రీయాకొండికులావతంసవరదం శృంగారలీలాస్పదం
ప్రాంచద్వేంకటరత్న పండిత దివాన్ భక్తప్రియం సర్వదం
సాంబం శ్రీసకలేశ్వరం స్మరమనఃపీఠాపురీవాసినం.

శ్లో. శ్రీమద్రావుకులాబ్ధిచంద్రమస సూర్యారాయరాజక్షమా
లక్ష్మీనామపతివ్రతాతిలక చెల్లయ్యాంబికా సేవితం
శ్రీరామారమణీ సతీహృదయగేహం మంగళాంచద్వపుం
సాంబం శ్రీసకలేశ్వరం స్మరమనఃపీఠాపురీవాసినం.

చూర్ణిక.

శ్రీమదఖిలచరాచరజగజ్జాలరక్షాదక్ష కరుణాకటాక్షవీక్షణాలంకార శారదానారదశరశరదభ్ర శరశ్చంద్రికాధవళాంభోరుహాంచద్యశస్సార కర్పూరహార మహితహిమాద్రిజామంద సౌందర్యారుణాధరబింబామృతాస్వాదనాలబ్ధ మాధుర్య మంజువచఃప్రవాహాభూషాయిత శేషాలంకృత దేహాసకలశాత్రవలతాలవిత్ర సూర్యచంద్రాగ్నినేత్ర దేవదానవగరుడగంధర్వకిన్నరకింపురుషసిద్ధసాధ్యచారణచతుర్ముఖప్రముఖనిఖిలబహిర్ముఖస్తూయమానావతరుణారణరంగరంగదుత్తుంగపరాక్రమ

శ్రీమచణా ప్రణతభక్తానేకకిల్బిషౌఘనిబిడాంధకారసూర శుంభదంభోధి హృదయగంభీర జగజ్జేగీయమాన జయశబ్దప్రపంచ గళారవజనకడమరుకాడంబరశూలాయుధాద్యలంకృతప్రహస్త గరుడధ్వజపదారవిందజంజనిత పవిత్రతరవియద్గంగాతరంగ కమనీయ జటాకలాపమస్త కన్యస్త శశిప్రశస్త నాదబిందు కళాంచితలయబ్రహ్మస్వరూపాత్మానాత్మాప్రకృతి వికృతిలక్షణాతీత పరమేశ్వరస్వరూప ఘోరవిగ్రహ విజయప్రతాప దిగంతవిశ్రాంతి తప్రకాశకోటిఖద్యోత సంతతైశ్వర్య సర్వమంగళాసమేత శిక్షితానేక దురాగ్రహ ? గ్రహానుగ్రహ విగ్రహాశ్రమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా సాధుజనచింతితాభీష్టఫలప్రదాయకా అనవద్యహృద్య వేద వేదాంతవేద్యమహాదేవ మహానుభావదేవతా సార్వభౌమ ప్రణవపూర్వకపంచాక్షరీ మహామహిమాభిరామ పురాణపురుషోత్తమ సత్తమ శ్రీమద్బాల కామేశ్వరీసుందరీ హుంకారిణీ మనఃపంకేరుహాలంకారచోరాపురుహూతికాపట్టణాలయ శ్రీమత్సకలేశ్వర చంద్రశేఖర శ్రీకర భవదేకాంత సేవక హృదయారవింద మిళిందాయమానాభిధేయ పరివేష్టిత ప్రమథగణ సముదయ సావధాన పూర్వకం తావకైకాంతసేవా విధానమవధారయః.

ద్విపద.

శ్రీమద ఖండ ల • క్ష్మి చిద్విలాస
శ్రీమించు చెన్నపు • రీ రాజ్యమందు,
శ్రీరమ్య గోదావ • రీ మండలమున
రారాజులందుఁ బే • ర్వడిన యతండు
రావువంశాబ్ధిపూ • ర్ణ సుధాకరుండు
కోవిద స్తుత దివ్య • గుణ మండనుండు
ననఘ లక్ష్మీనర • సాంబికా సుతుఁడు
ఘనతర శుభ కీర్తి • కాంతా రతుండు
భూసురాశ్రిత కల్ప • భూరుహంబగుచు,
భాసిల్లు సూర్యారా • ట్ప్రభు ధర్మపత్ని,

ప్రసూత చెల్లాంబికా ♦ రాజ్ఞీ మతల్లి
గణనాతి శయరూపి ♦ కలవెవజల్లి
ప్రాకార హర్మ్యోద్ధ ♦ రణ వైభవంబు,
వీకమై నిర్మింప ♦ విలసిల్లు సాంబ,
జగతి దదాజ్ఞీ స్ను ♦ షారత్నమగుచు
నెగడు రామాంబను ♦ నెనరు దైవంబ
రాజశిరోభూష ♦ రమ్య విలాస
రాజితాద్రినివేశ ♦ లావణ్యవేష
కరకురంగ సితాంగి ♦ గంగోత్తమాంగ
పురదైత్య భంగప్ర ♦ స్ఫుటదివ్యలింగ
శుంభద్గుణకదంబ ♦ సురగణాలంబ,
శంభో సదాశివ ♦ శంకరసాంబ,
భుజగేంద్రభూష ♦ సంపూర్ణసంతోష
అజబిడౌజముఖ స ♦ మర్చిత చరణా,
శ్రీసకలేశ యా ♦ శ్రితజనపోష,
హాసనిర్జిత చంద్ర ♦ కాంచద్వృషేష
యాకాండి కులకల ♦ శాబ్దిచంద్రిందు,
ప్రకట వేంకట ♦ రత్నసుకీర్తి,
వీరవరాధీశ ♦ విఖ్యాతమంత్రి,
పారమార్థిక బుద్ధి ♦ పరిశుభ్రమూర్తి,
మణిమయ గోపుర ♦ మంటపములును,
క్వణదురు కింకిణీ ♦ ధ్వజశతాంగములు,
భక్తిమై నిర్మింప ♦ బాభ్రవంబునను,
సక్తినొప్పారిన ♦ జందాద్రిగ్రమాళి,
భక్తకల్పద్రుమ ♦ వైభవస్తోమ,
ముక్తిధామాకృతి ♦ మునిజనధామ,
చిత్త మందేకాంత ♦ సేవావిధంబు,
చిత్తగింపుము దయ ♦ చిగుడింప దేవ,

లాలిపాటలు మంగ • ళములు నేలలును,
జోలరెచ్చరికలు • మూర్ణికల్ వెలయ,
బద్యగద్యములు దివ్వ • పదకీర్తనములు,
హృద్యమౌనట్లుగా • నేకాంతసేవ,
వాగ్ికటలీల • వర్ణములు నేసి
నీకొసంగెద భవా • నీచిత్తచోర,
పాహిమాం పాహిమాం • భవనాశయీశ,
జోహార్లు జోతలు • జోబిళ్లునామి,
భక్తజనంబులు • బరియించిదీని,
భుక్తిముక్తులు గల్గి • ముదమొందుచుండు
రహింభూషితాంగి మ • హాద్వ్రపతురంగ
రహిని శ్రీసకలేశ్వ • రా మంగళాంగ.

మ. సకలేశుండు నిజాశ్రిత ప్రకరభా • మాస్తోత్ర లోలాత్ముఁడై,
యకలంకస్థితి భక్తగేహకృతసే • వానందని దాృవశాం
గకుడై యుండుకతమ్మునన్ పతివియో • గావేశితా మోహావ
ళికమై పార్వతి తన్మహేశరత కే • ళీధ్యానదీనాస్యమై.

శా. శ్రీమదుృదృఁడు భక్తసంఘములు సం • సేవింప వేంచేయు నా
భీమంగూర్చి వియోగమందియు నుత • బ్బిబ్బ సతీరత్నమున్
సామీప్యంబుగఁ బిల్చిపాణివిభు ని • చ్చందోడి తెమ్మన్న నా
భామారత్నము నేఁగి ముద్దులొలుకన్ • బల్కెన్ మృడానీశుతోన్.

దూ తి క రా య భా ర ము.

శా. శ్రీలీలాసతి నన్నుఁ బంపినదిరా • శృంగారితాశాంబరా
నాలాలిత్యపు పల్కులన్ మదిని వి • న్నాణంబుగానిల్వరా,
మేలొప్పన్నను దెల్పుమన్న మనవుల్ • మీసన్నిధిన్విన్నైదన్
చాలన్ శ్రీసకలేశ పీఠపురవాసా వ్యోమకేశా శివా.

సర్వ. శ్రీరమామణీ మనోహర • సేవితాంఘ్రి సరోరుహా
నారదాదిమునీంద్ర దైత్యగ • ణార్చితా వృషభధ్వజా

చాపచాప భుజంగమంగళ • శారదాభ్రి యశస్కరా
సారవజ్ఞ గిరీశ గిరిజా • కాంతనిన్ బిల్చిందిరా.

మ. తమకంబై తగు నీవియోగమున కం • దర్పుండు దర్పంబుగా
సుమవక్షోజ యుగంబుసన్ గుసుమ బా • ణోద్ఘాటముల్ సేయగా
నిముసమ్మొక్కయుగాంత మయ్యె గద రా • నిర్నిద్రమై ప్రస్ఫురా
సమతన్ శ్రీసకలేశ పీఠపురవా • సా వ్యోమకేశా శివా.

దరువు. మారపిగ్రహమారణాస్త్ర • మానవచంచదనుగ్రహా
భూరియోగిని సేవితాసుర • పూజితాంఘ్రిసరోరుహా
మారుబారికి నోర్వకనుపలు • మారుదూలి కృశించెరా
కూరిమిని సకలేశ చిల్కల • కొల్కి నిన్ బిలచిన్దిరా.

శా. రాకాచంద్రుడు పండువెన్నెలలని • ర్వార్యంబుగా గాయగా
కేకుల్ కేకలు వేయగా పలుమరుం • గీరంబులుం గూయగా
ఢాకన్ మారుడుకూరుడై తనయ • ఖండ ప్రాణితోడాయగా
జోకయ్యెన్ సకలేశ పీఠపురవా • సా వ్యోమకేశా శివా.

మత్తకోకిల. తాపమార్పక తాళలేక న్ర • ఘాత్రిమన్ గడుజెందెరా
పాపమన్మథ మారణాంచదు • పాయమెఱుగుదు నన్దిరా
రాపుసేయక వేగరార ప • రాకు నొందక శంకరా
కోపమానక లేశ నానుడి • కొమ్మనిన్ బిలచిన్దిరా.

శా. జంబాల ప్రతిభావిలాసిత మహా • జాంబూనద స్వచ్ఛదే
హాంబున్ మిక్కిలి స్రుక్కిచిక్కెనుర నీ • యందాసచే సుందరా
తాంబూలం బిడె నీకొసంగినది రా • దాక్షిణ్యమున్ జూపరా
సాంబా శ్రీసకలేశ పీఠపురవా • సా వ్యోమకేశా శివా.

దరువు. జాలమేలర, జాలమేలర • శాంకరిన్ దనియింపరా
ఏలరా గతిలేలరా మన • వేళ రమ్మని వేలరా
గోలరా మరుగోలరా పిడి • గోల రమ్మని గోరెరా
వీలుగా సకలేశ యాయలి • వేణి నిన్ బిలచిన్దిరా.

శా. ఆహా యెంతవచించినన్ వినవు ని ♦ [illegible]హారముల్ [illegible]రా
దేహంబంతయు సీదెచున్నది రసం ♦ దేవ[illegible]
మోహావేశ భరాంగి గూడివిరహం ♦ భోరాశి దేల[illegible]
సాహాయ్యుండవునీవె పీఠపురవా ♦ సా వ్యోమకేశా శివా.

దర్వు. శ్రీధరుండ బలావతారము ♦ జెందఁజూచి భ్రమింపవా
రాధికామణివై జనించిన ♦ రాసదివ్విహారింపవా,
గాథలెందుకు గౌరినివ్వెడ ♦ గా నెఱుఁగదు నెఱుంగవా
సాధకుండవునీవె గిరీశా ♦ జ్ఞానానిన్ బిలచిద్దిరా.

మ. ఫణిభూషల్ పులిత[illegible] ముఖ్యముల[illegible] ♦ [illegible] సుందరా
మణిహారాంబర జాలముంపి[illegible] ♦ [illegible]
గుణరత్నాకరగౌరి తోడ [illegible] ♦ గూర్మి [illegible] వేచిరా
జనవద్యాసక లేశ పీఠపుర ♦ సా వ్యోమకేశా శివా.

దర్వు. అలదగామెయిఁ జందనంబిదె యల ♦ ధరాకృతి కంధరా
వలదురావెలిబూదెరా చిలు ♦ వలదు రా ప్తి బోలంగరా
కలదురాచెలువంపు నెచ్చెలి ♦ కలదురాసమనంబులో
వలపుగాసక లేశ మంజుల ♦ వాణినిన్బిలచిద్దిరా.

మ. నగవా వెన్నెలగోలురా తనువు మి ♦ న్నావన్నె బంగారురా
తొగలా కన్నులు పల్కులాసుధలు పో ♦ త్తుల్ బల్ పిటితాళులురా
ఖగయుగ్మస్త నిరామొగంబనఁగ సిం ♦ గారంపుజాబిల్లిలో
నగమాగాసక లేశ పీఠపురవా ♦ సా వ్యోమకేశా శివా.

దర్వు. అడవిగాచిన వెన్నెలాయెర ♦ యామెసోయగ మెన్నఁగా
తొడవులెల్లను సేటికాస్థితి ♦ తో తటస్థములాయెగా
పడుచుప్రాయమదెల్లనిన్నెడ ♦ బాసి పానుపుపాలుగా
సడలె శ్రీసక లేశ రమ్మని ♦ చాన నిన్ బిలచిద్దిరా.

దర్వు. కానగాంచిన వెన్నెలాయెర ♦ కాంతసోయగ మెన్నఁగా
మానికమ్ముల భూషణమ్ముల ♦ మర్చిసేటిక నుండెగా
పానుపు నతినపాయమెల్లను ♦ పాలుజేయుటలాయెగా
దీనమైె సకలేశ పార్వతి ♦ దేవినిన్ బిలచిద్దిరా.

శా. కామక్రోధమదాది మత్సరములం • కైనన్ త్వరంగూల్పరా
వేమారుల్ సఖిమోక్ష్కేరా కపుటన్ • ప్రేమించి కీలించరా
మోమున్ మోమునుజేర్చి ముద్దులిడరా • మోహంబుచల్లార్పరా
స్వామీ శ్రీసకలేశ పీఠపురవా • సావ్యోమకేశా శివా.

దరు. కామభూతము బట్టెసంధాను • గౌరినిన్నెజపించురా
సోముకాకలు మించెనీ శిర • సుంగలాతని నొంచరా
సోమదేవియు గండుతుమ్మెద • జూచితల్లడమందెరా
సామిగా సకలేశ నిరుపమ • శాలినిన్ బిలచిన్దిరా.

శా. రాకాచంద్రజటాకలాప శివరా • రారా జగద్వల్లభా
మారా మామణికేళి నేలగదరా • మాశాపహా శంకరా
రారాపువ్వులపాన్పునన్ మదన సా • మ్రాజ్యంబుచే కూర్పరా
సారస్యంబుగ పీఠపట్టణవిభా • సావ్యోమకేశా శివా.

మత్తకోకిల. ఎన్నగన్నిను బాయుటే చెలి • యెన్నడేని యెఱుంగునా
చిన్నప్రాయమునుండి జేసిన • చెల్మిపీడి యెఱంగెనా
యెన్నియైతే నేమి మక్కువ • నెల్లనెంచి రమింపరా
సన్నగా సకలేశ సుగుణవి • శాల నిన్ బిలచిన్దిరా.

శా. శ్రీసుదాప్రు కులాకలాపమగు శ్రీ • చెల్లాంబికాపావనా
క్షేమాలంకృత రాజ్యలక్ష్మీయనునా • శ్రీరామయాంబావనా
భామారత్నమునేలు మావిమలభా • స్వద్భక్త సంసేవనా
స్వామీ శ్రీసకలేశ పీఠపురవా • సావ్యోమకేశా శివా.

దరు. రావుసత్కుల చెల్లయాంబ న • రంబులిడి పాలింపవా
పావనాన్వయ రామయాంబక • వార్యసంపదలీయవా
భావజారి పురాసురారిద్వి • భాషిపుల్లకవీంద్రునిన్
గావవా సకలేశ చంపక • గంధి నిన్ బిలచిన్దిరా.

క. అనియిట్లు భక్తసేవా, ఘననిద్రనుజెంత తెల్వి • గలిగించుచు తా
ననియెనుమృదుమధురోక్తుల, వనితసతీవిరహతాప • వాస్తవములాగిన్

చ. ఎలమిని భక్తసేవల వహింపుచు • యోగసమాధినున్న యా
వలిమలయుల్లునిన్ మెలకు • వన్ దగజేసియు మాపరిచారముల్

పలుమరు దేల్చ్రావిని శు • భంబగుగా కనినంది నెక్కి దా
ఖలుఖచ రాగదుర్గ మణి • కొందరితానె మురంపె కాంతలన్.

క. వనితలు శ్రీసకలేశుని గనుగొని నవరత్నదీప • కళికలు వెలుగం
నునుబంగరుపళ్లెరములగొనిమంగళములనుబాడు • కొనుచు జ్జనుచున్.

మంగహారతులు.

కేదారగౌళ, లేక సురటరాగం—త్రిపుట, లేక ఆదితాళం.

మంగళంసర్వ । మంగళా । దేవ । మంగళవైభవ।రంగతాండవా॥ మం॥
సంగరవిజయుశు।రంగకరాంగా।గంగాకలితోత్తమాంగ।శుభాంగా॥మం॥
ఘనతరకరధృత । కలితకపాలా।వినమితసురముని । వినుతసుశీలా॥ మం॥
అణిమామణిమా । ద్యఖిలవిశేషా । మణిఫణిభూషిత । మంజులవేషా॥
భసితవిలేపనపావనదేహా । హసితపురాసుర । శ్యామలాస్నేహా॥ మం॥
ధరణీరథనా । ధనపురహాగణా । పురుహూతీపుర । పూజితచరణా॥మం॥
శ్రీనుచ్చెల్లాంబికా।ర్చితమృదుచరణా। రామయాంబికాంత।రంగసత్సదనా
పాశహస్తాద్వ । భాషి పుల్లకవి । భూసురనుపద । శ్రీసకలేశా॥ మం॥

మంగళహారతి.

సురటరాగం—ఆదితాళం.

శ్రీపార్వతీవిమల । చిత్తాబ్జచోరాయ । పాపౌఘతిమిరప్ర । భాకరాయ।
గోపతురగాయగిరి । చాపాయ । ధవళశుభరూపాయ।శితభసితలేపాయతే
జయమంగళం । మహోత్సవమంగళం॥
వీరాయ।శరధిగంభీరాయ।మేరుగిరిధీరాయ।కలుషాబ్ధితారణాయ। వీరాధి
వీరాయ।విశ్వస్వరూపాయ।నారాయణప్రియా।యభవాయ॥ జయ॥
మందారబిసకుంద।కుందాదినిభిబృంద।బృందారకాప్తకీర్తిప్రభాయ।
యిందుమకుటాయ।గోవిందసన్మానాయ।వందారుసురమునిస్యందాయతే॥
పాలితమునీంద్రాయ।ఫాలాగ్ని నేత్రాయ।శూలాయుధకలాపశోభితాయ
కాలకంఠాయసుర।జాలార్చితపదాయ। బాలకామేశ్వరీపాలాయతే॥ జయ
దోషాపహాయ।ద్విభాషిపుల్లకవీంద్ర।పోషాయ।నిత్యసంతోషణాయ।భా
షాధిపనుతాయ।పాశహస్తాయ।శుభవేషాయ । భుజగేంద్రభూషాయతే॥
జయమంగళం । మహోత్సవమంగళం॥

గీ. రతనపు నివాళులిట్టు లా • రామలోసంగ
సుకిరముగ నందిడిగ్గి పా • దుకలు దొడంగి
శివుండు తన మందిరము ప్రవే • శించునపుడు
హెచ్చరికలను బాడి ర • మ్మచ్చకంట్లు.

హెచ్చరికలు

—:-(o)-:—

1. వ హెచ్చరిక.

శ్రీరాగం, మధ్యమావతి—ఆదితాళం.

ఈశా భవనాశాంబర కేశాగత లేశా । ఆశాంశుక గిరిశాపర మేశా॥ హెచ్చ॥
మారాకృతిమారాసుకు। మారాసుకుమారా। హారాహిహారాగిరిధీరా॥
హాలాహలసుగళాజిన। చేలాముని పాలా। బాలాంయుత । సకలేశకృపాలా॥
గంగాధర।సంగీతసుసంగారిపుభంగా ।భంగీకృతత్రిపురా । సురసాంగా॥
తుంగోక్షతురంగా।భవభంగా।శివలింగా।ఆంగీకృతగిరిజాంతార్ధాంగా॥హె॥
పాపాంధదివాపాగిరి।చాపాగతతాపా।రూపాంతరగోపాసు।రూపా॥ హెచ్చ॥
తళుకుబంగరుమేడలో।తల్పంబునందు।వలపుల్ గొల్పుచుగౌరిసిగలయం॥
పొందువేళాయె।నిపుడిందుండుదయించె।సందేహము లే।కనుమజెంద॥ హె॥
మల్లెలు మొల్లలు।మంచిగొజ్జంగుల్ ।కొల్లకొల్లలు।పొన్నపజల్లా॥ హెచ్చ॥
జిలిబిలిపల్కుల।వలపుల్ గలిగించి।వలిమలికొమరితకలయున్॥ హెచ్చ॥

2. వ హెచ్చరిక.

ఆనందభైరవిరాగం—ఆదితాళం.

హెచ్చరిక జగదీశ । హృతదురితకోశా । హెచ్చరిక భవనాశ । హెచ్చుగ
ను మేశా॥హె॥

హెచ్చరిక జగములొగి। మెచ్చపరమేశా హెచ్చరిక పీఠాపురీశసకలేశ॥హె
నడుతలస్ వెల్గు పెంజడ పాగగాగ। జడపై నెలతురాయిసరి ఫేషుగాగ।
కడుపులితోలు బంగారు పట్టముగా।తోడవుపై గన్పింపదొడ రెనురబాగా

ఫణిభూషణములతో|భస్మగంధముతో|యుశిసూదిఘృణులతో నైశ్వర్య
ములతో|

మణిభూషాలంకార|మహిమపార్వతితో | నెనసినుచ్చటదీర | నేలుమగడ
యతో||హే||

ఘనుగుజ న్యాదిమై| బూదిబొదలంగ| ఘనుకమేల్బంగార| ఘంభమకమునగా
ఘనకంఠగిరళంబు|కి స్ఫూర్తిగాగ|కలనాదమనగ హుంకారరవముదగ||హే
శ్రీబాలకామేశ్వరీ| బాలతోను|జాబిల్లికాకలను|చల్లార్ప గాను
పూపాన్పు పైతులన్! నందిబాగాను| శాబానసగనిమ్ము|సతికిసామేను||

ఉ. ఈగతి పల్లవాధరలు • హెచ్చరికల్ పొసగించినంతలో
నా గగ నాంబుజంమకరు • నారద పూరిత మానసాబ్జుఁడై
లోగిటి కేగుదోఁ దనత • లోదరి మాటనిఁ జూచి తల్పులన్
బీగముపైవ మూసె చను • నేసతికై నను లోను వొగడా.

(1.) సం వా ద ము.

శి—దూతిఁ బల్కిన పల్కులన్ విని • తోడనే యురుదేరితిన్
నీతిగాదిటు తల్పుమూయుట • నీకు లోకవ శంకరీ
పా—నాతులెందరి నోతమింపగ • నాయకుండ వైతివి హాహా
లోతుగుండెగ లాడనంచును • లోనెఱుంగర శంకరా.
శి—నేను బొందిన చాన లెవ్వరో • నిర్ణయింపవె సుందరీ
కానిమాటలు బల్కనీకు సి • కాసమా ధరకంధరీ.
పా—కానిమాట లెదాయు కావని • కాంతలందు భ్రమించుటల్
నీనిజంబెఱ్వరు మొఱుంగరు • నీటుదాచకు శంకరా
శి—గోలసేయక తల్పుదీయవె • కోపమేలమనోహరీ
వీలుగాదిటు వీనిఘించుట • విభ్రమా భసుధాధరీ.
పా—నీలఫుం దలపాగజుట్టిన • నీమమొందుకు దెల్పరా
యేలనిల్వెడి రేలనేగుట • కేమి హేతువు శంకరా
—పాగగాదిది పెంజెడల్ దల • పైనజుట్టితి చండికా
యేగితిని రేలందు భక్తుల • యిండ్లలోనికి బాలికా

పా—నీగుణంబులు నీచరిత్రి లనే ♦ కముల్ చేల్పింతురా
యేగునీమెయి మంచిగంధము ♦ నేవెలంది యుంచెరా
శి—నీమనంబున దోచినట్లుగ ♦ నిందమోపుట ధర్మమా
భామ నీపయిగిలుగు మోహపు ♦ పాండిమంబని యెంచుమా.
పా—కావకుల్ నిజమూశరని లో ♦ కంబునందు ప్రసిద్ధిరా
సామి నీసిగపువ్వమర్చిన ♦ జాణయెవ్వతె దెల్పరా.
శి—ఓసతీ హాలాహలోజ్వల ♦ నోష్ణగతి చల్లారు పం
గాసిరంబున దాల్చు చంద్రిమం ♦ గాని విరిగాదుగమ్మలీ.
పా—హాసనిర్జిత చంద్రికా ధవ ♦ శాంగ మంగళదాయకా
భాసురమ్మగునట్టి నీసిగ ♦ వాసిరేగుట చేలరా.
శి—నాదుహస్తమునందు గలహారి ♦ ణంబు వేణిస్వణంబుగా
నాదరించి గ్రహింపరేగుట ♦ లామె సింధురగామినీ.
పా—మేదురంబుగ నీదువా తెర ♦ మీదనొక్కులు చందమున్
సాదరంబుగ దెల్పరా ఘన ♦ సార సారయశస్కరా.
శి—దొండపండని కీరమొక్కటి ♦ దొంగిలింపగ వచ్చినా
కుండువా తెరనొక్కగా నొ ♦ క్కులుగనంబడె నంగనా.
పా—చండశాసనుడన్నమాట ని ♦ జంబుగా సకలేశ్వరా
నిండినీకె చెలంగు కైతవ ♦ నీతిశాలివి శంకరా.

(2.) వ స ం వా ద ము.

శి. శా—ఏమెచిల్కలకొల్కి యేమెమగుచూ ♦ యేమేపరిఖాళాధకీ
యేమేయీనిశితల్పు మూయుదగునా ♦ హేబాలకామేశ్వరీ
పా—కామాంధుండవు సంధకారివి ♦ తమోగ్రస ప్రచారుండనే
నీమంబొప్పన నీకుచీకటి ♦ పవల్ నిర్ణితమేలన్ శివా.
శి. శా—రామా నేను పరాంగనా విముఖతన్ ♦ రాజిల్లుచుంటింగదే
నామీదన్ బలువాదులాడదగునా ♦ నారీశిరోరత్నమా.
పా—నీమాటల్ వినబోంకులంచు ♦ మదిలో నిల్పంగ దోచెంగదా
యేమందున్ శివవక్త్రమందు ♦ పసుపయ్యెన్ దీరికేమందువో

శి. శా—గోలా నావసనంబునన్ బసపుడా ♦ గుల్ గావు వీక్షింపవే
చేలంపుంబులి తోలుమత్సలు ♦ గదే శ్రీబాలకామేశ్వరీ.
పా—యా తేనీగళమందు నల్లగలువల్ ♦ హారంబుగా గ్రుచ్చి యే
భామారత్నమలంకరించినదిరా ♦ భావింప సర్వేశ్వరా.
శి. శా—సుదతీ నా మెడనల్లగల్వసరులం ♦ చున్ బల్కగాధర్మమా
యిదినాకంఠమునందు గల్గువిషమ ♦ హిచ్ఛాయగాదే సఖీ.
పా—యవియేరాకను లెట్టులాయెనుర ని ♦ దాసక్తినున్నాయె నా
పదరా తిన్నగి బొంకులాడక నికన్ ♦ పద్మాక్ష జామర్దనా.
శి. శా—సఖియాకన్గవ కెంపుగన్గొనిన ని ♦ చ్చల్ భాగ్యరేఖల్ గదా
వికలత్వంబొసరించి తౌమదికివిన్ ♦ వేమారు వేడన్ సతీ.
పా—యకటా కాటుకడాగులయ్యెనుర శు ♦ భ్రాంగంబుపై నెల్లడన్
ప్రకటంబైసరి లేర పీఠపుర శుంభద్గేహ ♦ సర్వేశ్వరా.

(3.) వసంవాదము.

శి—భర్మమణీగణ నిర్మిత భవ్యక ♦ వాటము దీనువెగారి, యిక
పా—సుర్మహృదయ నీమక్కువదెంసెను ♦ మాటాడకపోవో యీ మా.
శి—దూతికి నంపిన తోడనె వచ్చితి ♦ తుందుడు కేలనె గారి, యిం, తుం
పా—ఖ్యాతియె యింతటి రాతిరిదాకను ♦ యచిగితి వెక్కడికోయీ, శి, య
శి—భక్తులయిండ్లలో భజనలు సేయగ ♦ బడసివచ్చితినె గారి, సే, బ.
పా—భక్తులయిండ్లకు నరిగిన మొగమున ♦ వరకుంకుమ మేమోయీ, శి.
శి—కుంకుమగాదది యగ్నినేత్రమని ♦ కోవిదులందురె గారి, యిద, కో
పా—పంకజహారము లెవ్వతెవేసెను ♦ బాగుగ దెల్పగదోయీ, శి, బా
శి—పాములనడిగెదు తమ్ముసరులను చు ♦ భ్రాంతినొందితివి గారి, (భ్రా
పా—సామిగ తలనెక్కిన చెలియెవ్వతో ♦ సరళినిదెల్పగదోయీ, శి, స.
శి—కలజగములను పవిత్రము జేసెడి ♦ గంగానదియిది గారి, యిది.
పా—నలినజనుత మృదువగు నగుమొగము ♦ న్నది కారణమేమోయీ శి.
శి—నదివికసించిన సౌరభపలలిత ♦ నలినంబేమో గా, యది.
పా—నదిగలపద్మంబైతే కనులు క ♦ నంబడుచుండెనదేరా, శి, క.
శి—ఆవినీలాలక గంగజనించిన ♦ యూటడిన లే గా, యూ.

పా—కలితలయుగు కుంతలములు గలదిక • దానికేమనెదవోయీ, శి.
శి—నలిన దళాక్షిరో నదివ్యాపించిన • నాచుగాదటె గౌరీ, యది.
పా—చిలుకపలుకులువచించుచున్నయా • చిత్రముదెలుపగదోయీ శి
శి—కనుగొనలేనది విహరించెడి ఖగ • కలరవములేమో గౌ, క.
పా—ఘనతరసుందరకాయమనోహర • కంఠముగలదేమోయీ శి, కం
శి—జననుత గంగాఝరిని జనించిన • శంఖముగాదా గౌరీ, యిది.
పా—వనరుహాభవముఖ సురగణవందిత • బాహువులవేమోయీ శి
శి—బాహులుగావవి తామరతూడులు • బాగుగ జూడదె గౌ యిది
పా—సాహస ధైర్యవిశాలకృపానిధి • చన్బొంతులు గలవేరా శి, చ.
శి—స్తనములుగావవి నదినిగటించెడి • చక్రవాకములు గౌ, యివి చ
పా—యెనయగసుందర తరమైతిగువళు • వెక్కువున్నవేమోయీ శి, వె
శి—సరసిజ నయనాసురనది గలిగెడు • కెరటములేమో గౌ యివికె
పా—కెరటములైతే పొక్కిలియున్నది • తిరముగదెలుపగదోయీ శి, తి
శి—పొక్కిలిగాదది నద్యావర్తము • పోల్చిచూడుమిక గౌ, యిదిపో.
పా—పిక్కిరేలననావర్తంబైతే • పిరుదులున్నవేమోయీ శి, పి
శి—గంగాస్థిత కాంచనపులినములవి • గౌరవింపగదే గౌ, యికగౌర
పా—గంగాస్థిత పులినములైతే జం • ఘములుండుట దేమోయీ, శి
శి—మర్మమేల జలచరము లనందగు • మకరంబులు సుమి గౌ, య,
పా—మర్మములేదని మకరములనెదవు • మందగతులవేమోయీ శి ను
శి—రాయంచలనడకలు గావటె • యపరాధ మెంచకన్ గౌ, యప,
పా—హాయిగ జెప్పితి వన్నిటికన్నియు • నాఖ్యను దెలుపగదోయీ శి,
శి—సకలేశుండని సజ్జనులందఱు • సన్నుతిజేతురె గౌరీ
పా—సకలేశుండని నేనెఱుగుదు నిజ • సంగతి దెలుపగదోయీ శి,
శి—రుద్రుండనుమను నుతిజేసెదరని • రుద్రాదులునను గౌరీ, యని
పా—రుద్రుడవైతే రుద్రవాటిదరి • రూఢిగనుండగదోయీ శి, రూ
శి—సురుచిరమగునా పేరులు జెప్పెద • శూలధరుడనే గౌరీ, నేశూల
పా—మరిమరి శూలకు వైద్యులచెంతను • మందుభుజింపగదోయీ శి
శి—నిజముగ నీభక్తులు నీలకంఠుడని • నెనరునబిల్తురు గౌరీ, నె

పా—నిజమాడితివిక నీలకంఠపుల • నెలసడవికిపోవోయీ శి, నె
శి—పంచాస్యుండని పుణ్యపురుషులల • వాటుగ బిట్టురుగౌరి, లల.
పా—పంచాస్యుడవై తే కొంపగుహాల • బారిజరింపగదోయీ శి,
శి—అగ్గిపట్టుకొని యానతిజేతున • న్నాదరింపవే గౌరి, నన్నా
పా—అగ్గికన్నుల మాపోసిదవు నీ• కగ్గియనంగ భయమేరా శి, అగ్గి
శి—పాముబట్టుకొని ప్రతినజేసెద క • వాటముదీయవె గౌ, పా,
పా—పాములెత్తొడపులుగా మోపిన నీ• కేమిభయముగదవోయీ శి,
శి—మృషలని ప్రాణము పిసికించినచో • విషముదాగెన గౌ, నే. వి
పా—విషమె సుధామధురసమని మెక్కగ • విషమె హితవుగదోయీ శి
శి—నిజముగ మొక్కెదజాలమేలనిక • నీకులోలుడనె గౌ, నీకు,
పా—ద్విజుడై వెలయు ద్విభార్యము పుల్లకవిని•బ్రోవంగదవోయీ శి,

బ్రహ్మోపదేశము.

(4.) వసంవాదము.

శి—కలికీచిలుకల కొలికీ రతనపు తలుపుదీయవే గౌ,
పా—తలుపులు దీయతగదికతగద లదానింటికి పోవోయీ శి.
శి—దానిల్లెచటనో దారియెటుంగను దాచక తెలుపవె గౌరీ,
పా—దేనిదరిని బయల్దేరిటు వచ్చితొ తెరువదియే పోవోయీ శి,
శి—ముక్తికాంతని గనుగొనివచ్చితి నీమోముజూపగదే గౌ,
పా—ముక్తికాంతగలవానికి యింతటి మోహమెందుకుగదోయీ శి,
శి—మోహము ప్రకృతి మోహలక్షణము ముద్దియవే యో గౌరీ,
పా—మోహంబుడు గనిమోక్షానికి యెటుముక్తి గల్గె పోవోయి శి;
శి—మాయకులోబడినట్లగు పడుపరమాత్మరూపుడనే గౌరీ,
పా—మాయగెలచి పరమాత్ముడయిన యామర్మముదెలుపగదోయి శి
శి—తానునుమాయను సాంఖ్యమున తారక పాలవడు గౌ,
పా—దానిదెలసు కొనుతరువాత గలనిధానంబేదగునోయీ శి,

శి—రమణి తనంతనె యమనస్కంబుద యుంబై నిలుచును గా,
పా—అమనస్కంబై నంతనె బ్రిహ్మమయాధారంబేదోయి శి,
శి—ఆధారసహస్రాంతర లక్ష్యావ లోకనము గా,
పా—ఆధారసహస్రాంతర లక్ష్యంబచలముగనుగాదా శి,
శి—దేహికి జీవన్ముక్తిని బొందనిదేయుపాయ మగు గా,
పా—దేహమనిత్యము దీప్తి యొసత్యమదే బ్రహ్మంబగుగాదా శి,
శి—సోహంబ్రహ్మస్మియనెడును పరిశుద్ధసిద్ధియగు గా,
పా—దేహికిజీవికి గాలిఘటిలో దీపసామ్యమగుగాదా శి,
శి—భోగభాగ్యముల బొందుచు కుమ్మరి కుమ్మరపురువుగమనవలె గా,
పా—రాగభోగ మనురాగ కుశలమగు రాజయోగమిదిగదా శి
శి—రాజయోగిమన్నికటిక న్నను బహురమ్య సాధనము గా,
పా—శ్రీజనకాదులు రాజయోగులై సిద్ధిని బొందిరిగాదా శి, సిద్ధి
శి—రావుచెల్లయాంబికా రామయాంబికలు రాజయోగినులు గా,
పా—నీవెవ్వరు సన్యాసియోగివా నిజముగ దెలుపగదోయీ శి,
శి—సాక్షాత్పరమేశ్వరరూపుడనయి చయ్యనవచ్చితి గా,
పా—మోహనసతిని నేముద్దులగుటకగ ముచ్చట నెనసెదనోయీ శి,
శి—నీలోనాలో భేదంబేమిక నిర్వికల్పమే గా, యిక
పా—చాలిక తలపులు సడలించెద శివ సాయుజ్యమునెనయుంగా శి,
శి—శ్రీద్విభాషి పుల్లకవీంద్రుడు మనశిష్యుడుగాడా గా,
పా—అద్వైతుడతడు పరమపావనుండతనికేమి కొదువోయీ శి,

సంధి వాక్యము.

క. తలనున్న గంగ సతినిని బలుమరు వర్ణించి చెప్పి • పలుకన్వినితా
నులికిపడిగంగయిట్లనిపలుకంగదొడంగెనసతితోఁ•బరుషవచనముల్.

గం. కందా—ఓసీ! నీకొంగిటిలో నాసకలేశుండు • సరసమాడంగని
నే తీసుకొని గూడినానటె కాసంతయు నీకుసిగ్గు
కలదటెగారు కలదటెగారూ నీవలలోనుండినవాని •వల
పింపలేక నా, వలనుంచితివి సిగ్గుకలదటెగారూ.

గా. కం—ఓసీ! యానీయనుచును వాసినికని పెట్టకుండ • బల్కకదగునే!
వాసెంత నీవునెంతటి నాంపతివె వాగిపినెత్తి • నాడినగంగ
యాడినగంగా నీతోడ వాదించుటఁ • గూడదు
సురవేశ్య కులటవుగదెనెత్తి • నాడినగంగా.
గం. కం—తగువే తగ్గుము నీవాక
తగువరివా శక్తిరూపు • దాల్చి క్రిమముగా
మగనిని సగముగఁ జేసిన
మగువవుగదె నీవు నీతి • మాలినగారూ
శూలధరుఁడు నీకు • లోలుఁడైతే నీదు
పాలుగాఁ గానుము నా • జోలితల్పక నీతిమాలిన.
గాం. కం—రాతిరి పవలును ఏకప్రిపు
రీతిని గమనింను నీకు • త్రిజగంబులలో
నీతియు జాతియు నేమిటి
చాతుర్యము మానుమింక • జాలరిగంగా
జాలారిగంగా నీ • జాతి నీతులు జగ
జ్జాలమంతటను వి • శ్రాంతమయ్యెను గదే, జా.
గం. కం—రంగులు జంగులుఁ దాల్చి పసి
సంగంబున నెంత వాగ్రి • చనల వలపినన్
గంగాధరుండు నిను న
ర్థాంగీకారమున బొందె • నది గానవటే.
యదిగానవటే నీ • యతిశయ మే మింక
పదవే తిన్నగ నీదు • భవనంబులోనికి ॥య॥
గా. కం—మగఁడు చను విచ్చినం తనె
మిగులగ లొంగించి నెత్తి • మీఁదె క్కితివే
జగమున సతు లెవ్వరైనను
తగిరటె యీ పనికి గడుసు • దానవె గంగా ॥గడు॥
దానవు గంగా నీ • మానము దెలసెను
లేని పోని మాట • లల వో పద గడుసు దానవుగంగా॥

గం. కం— శ్రీ...పు చెల్లయాంబా
శ్రీరామసూర్యాంబికా వ • శీకరుఁ డగుమన్
వారి యభీష్టము లొసఁగిన
మేరుధనుర్ధరుఁడు శిరము • మీఁద నిలిపెనే
మీఁద నిలిపె విమ • మేను రాగ్నికంతా।
సాదితమై యుండఁ • గా నాని చెల్లంగ్ప॥మీఁద॥

గా. కం— సమరసగాగి సమాధా
నము జెప్పిన నిన్ను మెచ్చ • నగుఁగదె తరుణీ
తమకం బుడుగని పలుకులు
గమి చెడక వచింప గదవె • గంగాభవనీ।
గంగాభవానీ నీ • ఘనం మెల్లఁ గానుకో।
నంగదె పొకిత • నంబెల్ల చాలింపు॥గంగాభవానీ॥

గం. కం— మనమిద్దఱ మొకచోటనే
జననంబెతి మిమ్మడాని • శైలమునపు
ట్టినయిల్లు మనలకిపుర
కును నాథుడు శివుడుగాదె • కొదువేమనకుయిక,
కొదువేమె మనకు భ • క్తుఁడు పుల్లక విక్రృత,
పదములు బాడుచు • భవుని సేవింతము॥ కొదు,

గీ. గంగయును గౌరియిట్లు న • ఖ్యము వహించి
భవునిసన్నిధినుండు నా • దంపతులకు
ధూపదీపనివేద నా • దులనొసర్చి
రతనపు నివాళులిచ్చిరి • రమణులెల్ల

మంగళహారతి.

సురటరాగం— ఆదితాళం.

మంగళం-మంగళం-హేజననీ-మం॥
మంగళమంగజ-భంగసమాభిఖ్య-గంగాధరాత్మజ-రంగసారంగా
శృంగారితాభవా-ర్ధాంగిసుకృతసర్వ-మంగళాగారిఖ-రంగదృక్సంగా॥
హారపటీరనీ-హారమందారడిం-డీరసు-ధీరాకుం-పారశితారా

తారాశరదానార-దశర-శరచ్చంద్ర-శారయశఃపూర్ణ...రహారాను
కుందరదనశర-దిందువదనః సన్-మందహాసాభద్ర-మం...
కందసన్నశకచ-బృందబృందారక-వందితచరణార-విందా సానంద...
బాలాత్రిపురసుంద-కీలాలితగుణ-జాలాకరుణాల-వాసుశీలా
శ్రీలక్ష్మీచర్మ-చేలమూర్తిభక్తపాలినీ-యోగినీజాలమికేల॥మం
వాసిగశ్రీరావు-వంశాభరణచెల్లాం-బాసతీనేలినభాసురాంగీ-భూసుర
ద్వైనదక్షభాషిపుల్లకపీం-దదాసవర్ణిగా నువీలాస-జగజ్జననీ॥మం

మంగళహారతి.

ఆనందభైరవి రాగం—ఆటతాళం

లింగానీకిదేమంగళం-భవ-భంగానీకిదేమంగళం
లింగా-వృషభగు-రంగాగంగోత్తమాంగానుకరకు-రంగానకలేశ॥లింగా
వీరా-విగతవి-చారాభక్తమం-దారానతసుకు-మారాశివదివ్య॥లింగా
బాలా-హృదయవి-లోలాసుగుణవి-శాలాసురముని-పాలాశివదివ్య॥లిం
శ్రీరావుచెల్లాంబి-కారామమూర్తి-హారాదేవపరి-చారాహాదిదివ్య॥లిం
శేషాకలాపద్వ-భాషిపుల్లకపీందర-పోషానిత్యసంతోషాకరదివ్య॥లిం

చ. ఘనతర రత్నదీపకళి • కాంతరులు జ్వాలమై వెలుంగనా
వనితలు మంగళంబులను • బాడుచు హారతులీయభక్తులున్
మనమల రారసొంభసు • మంబులు గంధమలంకరించి పెం
పొదవగ సింహపీఠమున • నుంచిరి చంచమునూ మహేశులన్

పూజాక్రమం.

సురటరాగం—ఆదితాళం.

పూజించి వేడుకొన రే-భక్తులెల్ల-శంకరు॥పూ
పూజింపరెఘనపుణ్యచరితుని-యేజగములనే-లినపరశివుని॥పూ
శిరోభూ-షణుడగుదేవుని-రమ్య బాలకామేశ్వరీశునిక॥పూ
ధ్యానమునావా-హనపాద్యాదులు-స్నానగంధములుశోభిలుచుండ
స్నానపానసై-వేద్యంబులనిచ్చి-పూనియుపచరణ-ములసేవింపుచు॥పూ
సకలేశుడుని-ద్వకబృఢాద్యుడు-పరికటద్వభాషిపు-ల్లకవిపినుతుడు
సకలమైనసేవకజనఫలదా-యకుడగుచెల్లాంబికావరదునిక॥పూ

గీ. భక్ష్య భోజ్య చోష్య పానీ • యములేహ్యముల్
ఘుమఘుమ వాసనల్ • గుమ్మరింప
నయభక్తు లందరు • నైవేద్యములనిడి
రందఱొక్క మొగిన • యంగ మీఱ.

ఆరగింపుసేవ.

ఖరహరప్రియ రాగం — చాపుతాళం.

ఆరగింపరా సకలేశా నీ– వారగింపరా
ఆరగింపు భక్ష్యభోజ్యచోష్యము–లరటిపండ్లు మామిడిపండ్లు పనస ॥ఆరా
అన్నము తిమ్మన మప్పడములును వడ–యంబులును కొళం–బొదిగ శాకము
బూరెలరిసెలప్పములును గారెలు–బొబ్బట్లును నీ–కర్పిత మస్తుయిక ॥ఆరా
పాలు పెరుగు తే–నె జున్ను మీగడ–పంచదార పా–నకంబులారగించు ॥ఆర
పండుటాకు తే–లకులు వక్కాగ్రపు–వక్కలు–కస్తూరి–వరాక్షి కపూర్ణం ॥ఆ
చెల్లయాంబికా–ర్చితపద పంకజ–పుల్లకవిసుకృత పూజిత శివ నీ॥వార

ఆరగింపుసేవ.

రెండవ మోస్తరు, ఖరహరప్రియ రాగం—ఏకతాళం.

ఆరగింపగదరా–శంకర॥అర
ఆరగింపుము మంచి–బూరెలు బొబ్బట్లు–గారెలప్పములు–కజ్జంకర్జకాయ।
పానకంబును పాలు పంచదారయు జున్ను తేనెయరటిపండ్లు తియ్యమామిడిపండ్లు॥
అన్నము తిమ్మన–మప్పడాలొడియాము–లన్నియు దెచ్చినీకర్పించినాము॥
చెల్లాంబికార్చిత–శ్రీపాదపంకజ–పుల్లకవిస్తుత–భోజ్యములన్ని॥నీవార

క. ఘను డారగించి సంతసె
కనకాంగులు హంసతూలి • కాతల్పముపై
నునిచిరి యుమామహేశుల
గొనబుగ దంపతులు శయ్య • గూర్చున్నతరిన్.

క. అత్తరువును పన్నీరును
నుత్తమముగా నొకరికొకరు • కూర్మిం లరగిన్
సత్రియు సకలేశుడు తమి
మిత్రని దేహముల నలఁది • మెలగిరి వగలన్.

ప్రణయకలహపద్యాలు.

క. తనుబంపిన దూతికచెం
తనువచ్చిన చులకన జేసి • తలుపుబిడాయిం
చిన సంగతి స్ఫురియించిన
ప్రణయముతో గౌరికిట్లు • బలికె భవుఁడుదాన్.

గౌరీశ్వరుల సంవాదము.

శి. కం. దూతికనంపిన తోడనె
చేతోమోదమున నీదు • చెంతకురాగా
నాతరమరయక తలుపుల
మూతలు వేయింపఁదగునె • ముద్దులగుమాత్ర

గౌ. క. సేవకుల యిండ్లలోనికి
బోవలపినదనేఁడు నెపము • బూనిపరస్త్రీ
భావజకేళీమందిర
భావాగతిమనుట తల్పు • వైచితిని శివా.

శి. క. చెలికత్తెలిచ్చకములుగ
బలికినయువి నమ్మఁదగునె • పరమపురుషులై
వెలుగొందెడు ధీరులు పెర
చెలులవరింతురటె మోహ • చింతను సాధ్వీ.

గౌ. క. నీరూపము లావణ్యము నీరమ్యవిలాసగతులు • నేవిడలేకన్
దూరితినిగాని దోషవిదూరుడవని నేనెరుంగు • దునుసకలేశా.

శి. క. కొండలరాజతనయవై, యుండుటచేగాదెధైర్య • మొప్పబలికితే
చండీమెచ్చితినాయం,దుండినతమిబాయలేక • దూరితిననగన్.

గౌ. క. వినుకొండ దాసనైతినం
దిని వాహనమగుమ పశుప • తిత్వముగలమి
మ్మెన్నసి పతిగాఁగొంటిని
మనవిని వినిదెప్పఁటిఁక • మానుడి యభవా.

శి. క. ప్రణయమున బలికితిని యువి
కినుకకు మూలములు గావు • కించపడకునా

తనుదగ్ధ మొనరిచెని న
న్ననయము నెడబాయకుండు • మదిఁ గుమారీ.

చ. శిరమున నున్న గంగ శశి • శేఖరుఁ డద్రిజ కర్ధదేహము
చ్చెరువుగ నిచ్చియుండుటయు • చిత్తజ కేళికి నవ్వ్రతించుచున్
మురిపెము లెల్లఁ జూచి శివ • మూర్ధము నుండి గుభాల్న దిగ్గి యా
గిరిజ నెదిర్చి యిట్లు బలి • కెన్ వలపుల్ గను గంగ యొయ్యకన్.

సవతుల కయ్యపు సంవాదము.

సారంగ రాగం — ఆదితాళం.

గం—ఎవ్వతె వే నీ-యెక్కు-వేమి శివు-నేనయాగి వచ్చితివి-పోపోవె గౌ ఎ
గౌ—రవ్వలాడి నోరాచి పలుకగదే-రాకు రాకు యిక పోపోవే గం, రా
గం—నాథుని సగమాలాగున జేసిన-నాతివిగాపటే పోపోవే గౌ, నా
గౌ—నాథునెత్తి నెక్కి-నాట్యమాడిన సంగ-నాతివిగావటె పోపోవే గం, నా
గం—శివశక్తివియని జనులనగసుదా-శీనము లేదటె పోపోవే గౌ, శీన
గౌ—శివుశక్తి నినే నేగావున నుతి-జేయుటెగాదటె పోపోవే గంగ
గం—కొండదాన నీ గొప్పమెరుగుదును-గొప్పలు బలుకక-పోపోవే గౌ
గౌ—కుండగోడు మారివిగావటె నీ-గొప్పయేమిటిక పోపోవే గం,
గం—చాముండాయనిపించు కొనిన-నీ సంగతెరుగుదును-పోపోవే గౌ
గౌ—ఏమో మెట్టిగడ వెవ్వరు జూచిన-నీడ్పించెదనిల పోపోవే గం
గం—పారిపోకే పతినోడిలో-వేసుక పతినోసంగి మరిపోపోవే గౌ,
గౌ—పారిపోయెదు సవ్వ-భావమెవ్వరిదో-ప్రజలెరుంగరటె పోపోవే గం
గం—కుంకుమమోసెను గుడిలో శక్తివి-గొప్పనుకొంటివి పోపోవే గౌ,
గౌ—వంకరతిరుగులు తిరిగెడు నీతో-వాదమేలనిక పోపోవే గం
గం—రాకయున్న మగనిఁ బ్రతిమాలిన-రాణివిగావటే, గౌ
గౌ—రాకాసీయన మగని విడిచి-చరణాసెదనవటె పోపోవే గం
గం—గౌరి కులగోత్రములబుట్ట లేదటే
గౌ—గంగ కులగోత్రములు నీకు గలవటే
గం—గౌరి మాటకత్తె వు నీవు గావటె
గౌ—పోరాటకత్తె వు నీవు గావటే

గం—గౌరి నోరంబెత్తలగాచు గాదటే

గౌ—గంగ పోశేలనదిసీకు బువ్వటే

గం—గౌరికోపింపలోకులు సవ్వరా

గౌ—గంగనాపంచ జేరవెనాటిరో

గం—గౌరియక్కరో మ్రొక్కలనందవే

గౌ—గంగ మక్కువతో గలిపియుందమే

గం—గౌరయిక నేలు పీఠాపురీశుఁడు

గౌ—గంగ యికలంకసకలేశుఁడాతఁడు

గం—గౌరి చెల్లాంబనెల్లరక్షింతమే

గౌ—గంగ పుల్లకవీంద్రుని బ్రోతమే

గీ. అనుచు గంగయు గౌరిస్నే • హమును బూని
సకలసామ్రాజ్య వైభవ • స్థాయులగుచు
దండిసకలేశ్వరుని గూడి • యుండిరంత
లాలిపాటలు బాడిరి • లలనలెల్ల.

లాలిపాట.

ఆనందభైరవి రాగం—అటతేక చాపుతాళం.

లాలీ శ్రీవరగిరీశా-పరమేశ-లాలి విశ్వప్రకాశా
లాలి బాలామణీశా-సకలేశ-లాలి పీఠాపురీశా॥లా
భాగ్యైన సౌధమునను-రతనంపు-తూగుటుయ్యాలలోను
రాగములబాడి వినుచు-నిద్రించు-లాగునూ చెదమిదేను॥లా
అంగీకరముగి వలచి-మా సర్వ-మంగళాదేవి నెనసి
సంగీతములనుద సిసిని మరింపు-మంగజావస్థగెలిచి॥లా
నవరత్నఖచితమైన-హేమంపు నవ్యసింహాసనమున
ద్విజులందుగు గొల్చిన-వరములిడు-భవశతారాద్రిభవన॥లా
ఉల్లాసకలితబాలా-శ్రీరావు-చెల్లాంబికాత్మలోలా
సల్లలితహృదయమూల-దివ్యభాషి-పుల్లకవిసుకృతిజాలా॥లాలీ

జోల పాట.

జోజో గిరిశరాజ-జో యభ్రకేశా-జోజో దురితనాశ-జోజో జగదీశా॥జోజో
జోజో మధురవాణి-జోజో కల్యాణి-జోజో బంభరవేణి-జోజో మృడానీ॥జో॥
జో పార్వతికుమారి-జోజో సుకుమారి-జో సుందరాకారి-జోజో శివగౌరి॥జో॥
జో చెల్లమాంబాప-చోన్నతి స్తోత్ర-జో రామమాంబాప-నారమ్యగోత్ర
జో పుల్లకవిపోష-ణోపదక్రపాణీ-జో పురాణీ మేరు-చాపధరురాణీ॥జోజో॥

శోభనపు పాట.

సారంగరాగం—ఆదితాళం.

శోభన మేశంభునకు-ఘనశోభనమే పార్వతికీ॥
శోభనమే యంగజ-వైభవములు పరి-శోభింపగ సుత-లాభకరంబగు॥శో॥
సలలిత సౌరభ-ఘుమఘుమయన-సలపుల నవపు-వ్వులపానుపునను॥
అత్తరుకస్తురి-యగరుగంధములు-చిత్తము కోలందిని-యొత్తుగ నలదరె॥
రాపు చెల్లాంబికా-రామయాంబికల-బ్రోవన లదుమహా-దేవుని కిప్పుడు॥శో॥
లలిపుల్లకవివ-రదుండై పురహరు-డలసి నిదురగొనె-తలుపులు మూయుడి॥

ప్రమథగణరక్షకత్వనిరూపణము.

కం. ప్రమథగణావర్యులారా!
యుమయును సకలేశ్వరుండు • నొద్దికను శుభో
త్తమ నిద్రను బొందుచుండిరి
సముదంబున మీరలుండి • జాగ్రత గనుడీ.

దిక్పాలక రక్షకత్వ నిరూపణము.

కం. ఉమయును సకలేశుండును
సుమతల్పమునందు భావ • జుని ఘనకేళిన్
దమిగూడి నిద్రజెందిరి
ప్రముదంబున మీరిగావ • వలె నమరేంద్రా.

యాల. అందమైన మేడలో నిం • పొందగా బాలామణితో
నిందుధరుండు పవళించెరా • ఓ పురందరా-యిందు భద్రముగా నుండరా.

కం. వరపీఠాపురసకలే, శ్వరుండంగజకేళి దేలి • పార్వతితోని
ద్దురబోవుచుండె వైశ్వా, నర నీదిశ నీవు రక్ష • ణము సేయవలెన్.

యాల. చేతోమోదమున శైలా ♦ రాతిదిక్కునాతడుండె-నీతరి
నీదిక్కుగాయరా వీతిహోత్రియా ♦ రాతిరిజాగ్రతనుండరా॥

కం. దండధరకుసుమసాయక, భండనమునవలసిసొలసి ♦ పార్వతియుగిరీ
శుండునుశయనించిరియిట,నుండుముభద్రంబుగాగు♦ణోన్నతమతివై

యాల. రంగుమీరగాను సర్వ ♦ మంగళారతుల నలసి
యంగజారినిదురించెరా♦ఓదండధరా-చంగున భద్రముగానుండరా.

కం. రక్షోనాయకగౌరీ, వక్షోజద్వయవిలిప్త ♦ వరగంధలస
ద్వక్షుండై పవళించెను, దక్షాధ్వరహారుడుజాగ్ర ♦ తనుగావవలెన్

యాల. యక్షకిన్నరకింపురుషా ♦ ధ్యక్షులు సేవించియేగ-నుక్షతురగుడు
పరుండేరా-రాక్షసేశా ♦ దక్షత భద్రముగా నుండరా.

కం. వరుణా నీదిశ భద్రము, ధరజాబింబోపమితసు ♦ ధా ధరపానాం
కురితపరవశముతోని, ద్దురఁజెందెనుహరుడు తెల్వి♦తోనుండవలెన్

యాల. ఆటపాటల జోకొట్టి ♦ బోటులిండ్లకేఁగిరగ్ని ల
లాటుడునిద్రింపుచుండెరా♦ఓవరుణా!యీపాటిభద్రముగానుండరా.

కం. మారుత నీదిశజాగ్రత, తో రూఢిగఁగాచి తెల్వి♦తోనుండవలెన్
గౌరీ గాఢాలింగన, భారముపడలింప హరుఁడు ♦ పవళించె నిటన్.

యాల. వీడెముల్ సేవించిగౌరి ♦ తోడ జోడుఁగూడి శివుఁడు
వేడుకనిద్రింపుచుండెరా♦ఓవాయుదేవా!దాడినిభద్రముగనుండరా

కం. ఓయికుబేరా?శుభసం,ధాయకుడగుహరుఁడుపుష్ప♦తరతల్పముపై
నాయకితోసుఖముగని,ద్రాయుతుడగుజాగరూక♦తనుఁగనుగొనుమా

యాల. బాలకామేశ్వరీసతీ♦లోలుఁడై పూలపాన్పున శూలినిద్రనేలు
ఓయీ! కుబేరా? చాల ♦ భద్రముగా నుండరా. [చుండెరా

కం. ఈశానఁ గాచియుండుము, లేశంబేనియును నిద్ర ♦ లేకుండంగన్
యాశనుద్విభాషిపుల్లక, పీశసుతుఃడుశంకరుఁడుర♦హిం బవళించెన్

యాల. రావు శ్రీచెల్లమ్మాంబికా ♦ రామయాంబార్చితుఁడై గౌరి
దేవితో పవళించి యుండెరా ♦ ఓయీ ! యీశానా ? నీవు
భద్రముగానుండరా.

మే లు కొ లు పు.

భూపాళరాగం—అటతాళం.

మేలుకోరాసాంబ-మేలుకోరాయంబ-మేలుకొల్పి వేగ।
మేలుకో-బాలాకుచకుంకు-మాలంకృతదివ్య-ఫాలగుణజాల- మే॥మే॥
తెల్లవారవచ్చె-దిక్కులు తెలివొందె-మల్లికపరుండక మేలుకో
చల్లగాడ్పులుల్ల-సిల్లెదీపకళిక-లెల్ల వెల్లనయ్యె- మేలుకో॥మే॥
నలినముల్ విరిసెచు-క్కలగమినూ సెత-మ్ములముచప్పనయ్యె- మేలుకో
కలకలపక్షుల-కలరవములుహెచ్చె-కలువలు ముకుళించె- మేలుకో॥మే
కొసరుపలుకులతోడ-గుసగుసలాడక-కసికందకుండగ- మేలుకో
పసనల్గిజేరాడు-పసపువల్వలుజూచి-హాసియింతు రెవ్వరైన మేలుకో॥మే
దేవతులెల్లనిన్-భావించుకొనుచునం-సేవింపవత్తురు- మేలుకో
రాపుచెల్లాంబికా-రామయాంబికల-సేవలిపొద్దున మేలుకో॥మే
భూరిభుజంగాంగ-పుల్లకవీంద్రనం-పూజితపదపద్మ మేలుకో
సారసభవముఖ-చంచన్ను తాఘన-సారయశోగంధ మేలుకో-మేలుకో-రా

మం గ ళ హా ర తి.

సురటరాగం—ఆదితాళం.

శ్రీకంఠశార్వ-శంబరరిపుహర-నీకు-మంగళం-శుభమంగళం
నాకాధిపగణనాథ-వందితనీకు-మంగళం-శుభమంగళం
గజదైత్యహరణనా-గకలాపగణ-నీకు॥మం॥శు॥
నిజభక్తనికరవ-న్దితపాదయుగ-నీకు॥మం॥శు॥
చేగొనిభక్తు-చెలంగించిన-నీకు॥మం॥శు॥
మాకందతేకనివా-పరములిడెదు-నీకు॥మం॥శు॥
రాపుచెల్లాంబా శ్రీ-రామాంబావన-నీకు॥మం॥శు॥
దేవదేవపుల్లకవిసు-స్థిరకృతిచయ-నీకుమంగళం-శుభమంగళం॥

ఫలశ్రుతి.

ఉ. ఈకథ నెవ్వరేనిఁ బఠి • యించిన వ్రాసిన విన్నసంపద
స్తోక నిరంతర ప్రతిభఁ • జొప్పడ నిత్యము భక్తియుక్తిమైఁ
ప్రాకటశ్రీల నైహిక ఫ • లంబులఁ బొంది శివప్రసాద సు
శ్లోకతఁ బుణ్యలోకములఁ • జూడఁగ నందగు వారలిద్ధరన్.

స్వస్తి.

శ్లో. స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం।
న్యాయేన మార్గేణ మహీం మహీశాః।
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం।
లోకాస్సమస్తా స్సుఖినో భవంతు॥

శ్రీసకలేశ్వరార్పణమస్తు,

సర్వేషాం సమస్త మంగళాని భవంతు,

సకలేశ్వరైకాంత సేవాకథనము,

సంపూర్ణము.